RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
బుధవారం । 5 । ఆగస్టు । 2026

# ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన ఏరియా జీఎం సిహెచ్. వెంకట రమణ




కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్. వెంకట రమణ మంగళవారం జిల్లా ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగూడెం డీఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఆర్‌డీవో డి. మధును వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి అభివాదం చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కొత్తగూడెం ఏరియా అభివృద్ధి, జిల్లా యంత్రాంగంతో సమన్వయం, ప్రజా ప్రయోజన కార్యక్రమాలపై సంక్షిప్తంగా చర్చించారు. నూతన జనరల్ మేనేజర్‌కు జిల్లా ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో పరస్పర సహకారంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

# ప్రజాసమస్యల పరిష్కారమే ఎజెండాగా కార్పొరేటర్లు పని చేయాలి: డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



పాల్వంచ, (తెలంగాణ వాణి)

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా గా కార్పొరేటర్లు తమ డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లతో సమావేశం జరిగింది. కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం బుధవారం జరగనుండగా, కార్పొరేటర్లు ఏ విధంగా సమస్యలపై స్పందించేలా చూడాలో చర్చించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రజలు తమ మీద ఎన్నో ఆశలతో కార్పొరేటర్లుగా ఎన్నుకున్నారని, వారి ఆశలను వమ్ము చేయకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తిక్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నూకల రంగారావు, అధికార ప్రతినిధి, రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్లు రావి రాంబాబు, దుంపల రాజేష్, సీరపు సుగుణ, వేగినాటి భవిత, హోళి శ్రీను, నూకల సరిత, బానోత్ బాలునాయక్, దంతె బోయిన నరేష్, డాక్టర్ స్వప్న, ఆకునూరి సుప్రియ, మహమూద్, కె.కె. శ్రీను, జల్లి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో కమిషనర్, కార్పొరేటర్ పర్యటనతక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం



పాల్వంచ (తెలంగాణ వాణి)

వరదల కారణంగా నెలకొన్న పరిస్థితులను అధికారులు స్వయంగా పరిశీలించారు. మంగళవారం 5వ డివిజన్‌లోని వరద ప్రభావిత లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేషన్ కమిషనర్ సుజాత, 5వ డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత పర్యటించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీరు నిల్వ లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, చెత్తను వెంటనే తొలగించడం, దోమల నివారణ చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన అన్ని చర్యలు వెంటనే చేపట్టాలని ఆమె స్పష్టం చేశారు.

# కొత్తగూడెం ఏరియా జీఎం వెంకటరమణకు ఘన సత్కారం



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

కొత్తగూడెం ఏరియా నూతన జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్. వెంకటరమణను ఏరియా సివిల్ ఏజీఎం రామకృష్ణ ఆధ్వర్యంలో కాంట్రాక్టర్లు ఘనంగా సత్కరించారు. ఆయన నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ, నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్లు సాంబిరాజు, గుట్టకింద శీను, మల్లయ్య, ఈశ్వరయ్య, శివ, షమీం తదితరులు పాల్గొన్నారు.

# పీకే ఓసి-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం బిఎంఎస్ పోరాట ఫలితమే

**బిఎంఎస్ జాతీయ నాయకులు లక్ష్మిరెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సింగరేణియులు**

**ఎబికెఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవ నాయక్ ఆధ్వర్యంలో సంబరాలు**





కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి మణుగూరు పీకే ఓసి-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ బిఎంఎస్ పోరాట ఫలితంగానే సింగరేణికి దక్కిందని బిఎంఎస్ అనుబంధ ఏబీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యులు పి మాధవ్ నాయక్ పేర్కొన్నారు. మణుగూరు లోని పీకే ఓసి-2 డీప్ సైడ్ కోల్ బ్లాక్ సింగరేణి దక్కటం పట్ల బిఎంఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు మిఠాయిలు తినిపించుకుని హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు బి. రాంసింగ్ అధ్యక్షతన సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు బాణాసంచాలు కాల్చి, కార్మికులకు మిఠాయిలు పంచి ఆనందోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ నాయక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆర్థికాభివృద్ధి దిశగా కొనసాగేందుకు ఇది మరో చారిత్రాత్మక ముందడుగు అని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మణుగూరు పీకే ఓసి-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం పట్ల సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, యాజమాన్యం, తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్, తెలంగాణలోని తాడిచర్ల- కోల్ బ్లాక్ సింగరేణికి దక్కిన అనంతరం, ఇప్పుడు పీకే ఓ సి-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ కూడా సింగరేణికి లభించడం సంస్థ భవిష్యత్‌కు ఎంతో కీలకమైన పరిణామమని పేర్కొన్నారు. ఈ బ్లాక్ సింగరేణికి దక్కేలా నిరంతరం కృషి చేసి, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో సమర్థవంతంగా ప్రయత్నాలు చేసిన బిఎంఎస్ జాతీయ నాయకులు కే. లక్ష్మిరెడ్డి కి, అలాగే రాష్ట్ర ప్రభుత్వం జెన్‌కోను పోటీగా దింపిన నేపథ్యంలో సింగరేణి ప్రయోజనాలను పరిరక్షించేలా ప్రత్యేక చొరవ తీసుకొని కీలక పాత్ర పోషించిన కేంద్ర బొగ్గుఅండ్ గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ తరఫున అనేక సందర్భాల్లో కేంద్ర మంత్రికి వినతిపత్రాలు అందజేసి, పీకే ఓసి- డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ బిడ్డగా, సింగరేణి శ్రేయస్సు పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించిన ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. ఆగస్టు 3, 2026న వేలం ప్రక్రియ విజయవంతంగా పూర్తికాగా, పీకే ఓసి - డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కిందన్నారు. ఈ బ్లాక్‌లో సుమారు 180 మిలియన్ టన్నుల నాణ్యమైన ( జి-8 గ్రేడ్) బొగ్గు నిల్వలు ఉన్నాయని, సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల ఉత్పత్తితో 25 సంవత్సరాల పాటు గని కార్యకలాపాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 2,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. రూ.43,000 కోట్లకు పైగా ఆదాయం సమకూరడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి రూ.10,500 కోట్లకు పైగా ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు. తెలంగాణ ఇంధన భద్రతను బలోపేతం చేయడంతో పాటు, సింగరేణి భవిష్యత్ అభివృద్ధికి, సంస్థ ఆర్థిక బలోపేతానికి, కార్మికుల ఉద్యోగ భద్రతకు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని పి. మాధవ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీ కృష్ణారెడ్డి, టీఎస్ పవన్ కుమార్, అజ్మీరా వెంకటేశ్వర్లు, మొగిలిపాక రవి, కాసర్ల మోహన్, శైలేష్ కిరణ్, కోదండరాం, బాలకృష్ణ, కోల హరీష్, ఠాగూర్, రాజేందర్, ఉదయ్ కుమార్, చంద్రశేఖర్, వడ్డీ కాసులు, వీర కుమార్, ఏ మోహన్, శ్రావణ్ కుమార్, రాజేష్, నరేష్, అల్లి ప్రకాష్, ఆత్రేయ, దినేష్, సుధాకర్, అశోక్, భీమన్న, వీర కుమార్, రాము, కిరణ్, నాగేశ్వర్ నాయక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బద్లావ్ జరూరీ హై మార్పు కావాలి పోస్టర్ ఆవిష్కరణ



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), ఎన్ఎఫ్ఐడబ్ల్యూ (మహిళా సమాఖ్య) ఆధ్వర్యంలో బద్లావ్ జరూరీ హై మార్పు కావాలి నినాదంతో ఆగస్టు 6 నుంచి 12 వరకు నిర్వహించనున్న ప్రజా చైతన్య యాత్రలు, సెప్టెంబర్ 1న ఢిల్లీలో చేపట్టనున్న చలో ఢిల్లీ మహా ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే మార్గమని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సీతారామసీతమ్మ ధార ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించాలని, బీటీపీఎస్, సీతారామ ప్రాజెక్టు, కేటీపీఎస్ తదితర ప్రాజెక్టుల నిర్మాణాల కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని కోరారు. జిల్లాలో కార్మికుల కోసం ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేశారు. ఆగస్టు 6 నుంచి 12 వరకు నిర్వహించే ప్రజా చైతన్య యాత్రలను, సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే చలో ఢిల్లీ మహా ర్యాలీని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరిష రత్నకుమారి, పైడిపల్లి లక్ష్మి, మేదిని లక్ష్మి, దార్ల లక్ష్మి, పల్నాటి వీణ, పల్నాటి ప్రశాంత్, షేక్ షాహిన్, శ్రీరాములు విజయలక్ష్మి, కవిత, సుజాత, భారతి తదితరులు పాల్గొన్నారు.

# నూతన జీఎం వెంకటరమణకు ఎఐటీయూసీ శుభాకాంక్షలు



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

కొత్తగూడెం ఏరియా నూతన జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణను ఎఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమీ రాజ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. సింగరేణి అభివృద్ధి, ఉత్పత్తిఉత్పాదకత పెంపుతో పాటు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కార్మికుల భద్రత, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు వారి సమస్యల పరిష్కారంలో యాజమాన్యం సానుకూలంగా వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు సారయ్య, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లగౌడ్, వై.వి.రావు, కందికట్ల వీరభద్రయ్య, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, ఉపాధ్యక్షుడు కత్తర్ల రాములు, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బేరర్ సందబోయిన శ్రీనివాస్, పిట్ కార్యదర్శులు మధుకృష్ణ, కమల్, సౌజన్య పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో ప్రతి ఎకరాకు సీతారామ జలాలు అందించాలి

**ధరల పెరుగుదల, కార్మిక చట్టాలపై దాడిని ప్రతిఘటిద్దాం**

**పెండింగులో ఉన్న పోడు భూములకు పట్టాలిచ్చి ఆదుకోవాలి**

**బద్లావ్ జరూరీ హై నినాదంతో దేశవ్యాపిత నిరసనలు**

**రేపటి నుంచి ప్రజాచైతన్య యాత్రలు**

**మీడియా సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా**



కొత్తగూడెం, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)

సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని ప్రతీ ఎకరానికి సాగునీరు అందించి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని, ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కొల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని తాటిపల్లి రెసిడెన్సీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 7,80,000 ఎకరాల ఆయకట్టు ఉండగా, ప్రస్తుతం కేవలం 2,40,000 ఎకరాలకే నీరు అందే పరిస్థితి ఉందన్నారు. సుమారు 100 కిలోమీటర్లకు పైగా గ్రావిటీ కాలువలు తవ్వి స్థానిక ప్రజలను నిర్వాసితులను చేసినప్పటికీ పూర్తి స్థాయిలో జిల్లా రైతాంగానికి సాగునీరు అందించకపోవడం దుర్మార్గమైదన్నారు. ఆయకట్టు పరిధిని పెంచి ఇల్లందు, పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లోని చెరువులను నింపి సాగునీరు అందించాలని కోరారు. నిత్యావసరాలు, పెట్రో ఉత్పత్తుల ధరలను నియంత్రించాలని, పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధం చేయాలన్నారు. కేంద్రం మార్చిన 44 కార్మిక చట్టాలను రద్దు చేయాలని, విద్య, ఉపాధి హక్కులను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులుగా చేర్చాలని స్పష్టం చేశారు. మతోన్మాద శక్తుల నుంచి దేశ ఐక్యతను, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లాలో మిగిలిన 73,000 ఎకరాల పోడు భూములకు వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని, కేటీపీఎస్ సమీపంలో కొత్త ప్లాంటును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలానికి ఆనుకుని ఉన్న 5 గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని, విద్యా, వైద్య రంగాలను పేదలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనకై సీపీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రేపటి నుండి 14 వరకు ప్రజా చైతన్య యాత్రలు అందులో భాగంగా జాతీయ, జిల్లా స్థాయి సమస్యలపై భద్రాద్రి జిల్లాలో ఏడూళ్ల బయ్యారం నుంచి అశ్వారావుపేట వరకు అన్ని మండలాలను, గ్రామాలను కలుపుతూ యాత్రలు చేపడుతున్నామని తెలిపారు. సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో లక్షలాది మందితో దేశంలో మార్పు కోసం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. యాత్రలకు అన్నివర్గాల ప్రజలు సంఘీభావం తెలపాలని కోరారు. విలేకర్ల సమేషంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, చంద్రగిరి శ్రీనివాసరావు, వి పూర్ణచందర్ రావు, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, గనగళ్ళ వీరాస్వామి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కె ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
బుధవారం । 5 । ఆగస్టు । 2026

# నూతన కలెక్టరేట్ ఆర్చి ఆకర్షణీయంగా నిర్మించాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

**ప్రధాన గేటు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలి**

**అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలి**



**కరీంనగర్, ఆగస్టు 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నూతన కలెక్టరేట్‌లో నిర్మిస్తున్న ఆర్చి ఆకర్షణీయంగా, నాణ్యతతో, జిల్లాకు గుర్తింపుగా ఉండేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నూతన కలెక్టరేట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్చి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్చి నుంచి ప్రధాన రహదారి వరకు ఉన్న పరిసరాలను సుందరంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రధాన గేటు నిర్మాణంతో పాటు రహదారి, ల్యాండ్‌స్కేపింగ్, పచ్చదనం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నిర్మాణ పనిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే విధంగా ఆర్చి నిర్మాణం ఉండాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను సమ న్వయంతో నిర్వహిస్తూ కలెక్టరేట్ పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిష నల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, ఆర్ అండ్ బి ఈఈ కుమారస్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాలమాదిగలను పాలకులు అంటరాని వారిగా చూడొద్దు

**పార్టీ జిల్లా పదవులు, నామినేటెడ్ పోస్టులు కేటాయించాలి**

**ఒకే సామాజిక వర్గానికి చెందిన అధికారులకే ప్రాధాన్యం ఇవ్వడం మానుకోవాలి**

**సబ్‌డివిజనల్ స్థాయి దళిత అధికారులకు అవకాశం కల్పించాలి**

**సోషల్ జస్టిస్ ఫోరం ములుగు జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రావు**

**ములుగు, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**



ములుగు జిల్లాలో మాలమాదిగలు 18 శాతం జనాభా ఉన్నప్పటికీ రాజకీయంగా సరైన గుర్తింపు కల్పించడం లేదని, ఇది వారిని అంటరానివారిగా చూస్తున్నట్లుగా కనిపిస్తోందని సోషల్ జస్టిస్ ఫోరం ములుగు జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. మాలమాదిగలకు పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు కేటాయించక అవమానపరుస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో 9 శాతం జనాభా కలిగిన ముస్లిం వర్గానికి రెండు కో-ఆప్షన్ సభ్యుల పదవులు కేటాయించడం సంతోషకరమేనని, అదే విధంగా మాలమాదిగలకు కూడా పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని కోరారు. జిల్లాలో 7 శాతం కూడా జనాభా లేని ఒక సామాజిక వర్గానికి జిల్లా అధ్యక్షుడు, చైర్మన్ వంటి పదవులు కేటాయించడంతో పాటు, అదే వర్గానికి చెందిన సబ్‌డివిజనల్ స్థాయి అధికారులు ఏళ్ల తరబడి కొనసాగుతున్నా వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. పేదలను, ఇతర సామాజిక వర్గాలను అణిచివేస్తూ వ్యవహరిస్తున్న అధికారులపై పాలకులు నియంత్రణ చూపడం లేదని అన్నారు. ములుగు జిల్లాలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న సబ్‌డివిజనల్ స్థాయి అధికారిని బదిలీ చేయాలని, దళిత సామాజిక వర్గానికి చెందిన పోలీసు అధికారులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో దళితులను అంటరానివారిగా చూడకుండా తగిన పదవులు కల్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఓట్లు మాత్రమే కోరుతూ, పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల కేటాయింపులో మాలమాదిగలను విస్మరించడం వారిని అణచివేయడమేనని, అంటరాని వారిగా చూడటమేనని ప్రభాకర్ రావు విమర్శించారు. ఇప్పటికైనా పాలకులు పెద్ద మనసుతో వ్యవహరించి మాలమాదిగలకు ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో తగిన ప్రాధాన్యం కల్పించి గౌరవించాలని ఆయన కోరారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలి



**తిమ్మాపూర్, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**
తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఎన్ఎస్ఎస్, తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈగల్ ఫోర్స్ డీఎస్పీ ఉపేందర్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ విజయ్‌కుమార్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి. సంతోష్ పాల్గొని విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబాలు తీవ్రంగా దెబ్బతింటాయని వివరించి, డ్రగ్స్ దుష్ప్రభావాలపై ప్రత్యేక వీడియోలను ప్రదర్శించారు. అనంతరం డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, పోలీసు, ఎక్సైజ్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో సింగరేణికి కొత్త ఊపిరి

**వేలంలో మణుగూరు పీకేఓసీ-2 డిప్ సైడ్ సింగరేణికి దక్కడం చారిత్రక విజయం**

**మొన్న నైనీ ప్రారంభించాం, నిన్న తాడిచర్ల-2 బ్లాక్ కు మైనింగ్ లీజు సంపాదించాం**

**నేడు మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్‌ను సింగరేణికి దక్కేలా చూశాం**

**నెల వ్యవధిలో సింగరేణికి రెండు చారిత్రక విజయాలు నమోదు**





**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**
మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్ నుంచి ఏటా 6 మిలియన్ల చొప్పున 20 ఏళ్లు 120 మిలియన్ టన్నుల జీ-8 నాణ్యమైన బొగ్గు వెలికితీతకు అవకాశం ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ నేపథ్యం లోనే 2 వేల మంది ఉపాధికి, భద్రత, మణుగూరు ఏరియాకు మరో 20 ఏళ్ల భరోసా కల్పించినట్లు అవుతుం దన్నారు. సింగరేణి భవిష్యత్, తెలంగాణ ఇంధన భద్రతే తమ ప్రాధాన్య అంశాలుగా చెప్పారు. కోయగూడెం-3, సత్తుపల్లి-3 బ్లాక్‌లను సాధించడమే తదుపరి లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు.

**సింగరేణి మరింతగా విస్తరించేలా పూర్తి సహకారం**

ప్రజా ప్రభుత్వ కృషితో మరో విజయగాథ అని చెప్పారు. తొలిసారిగా వేలంలో పాల్గొని మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణి దక్కించుకోవడంపై అమెరికా నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వంలో సింగరేణి పరి రక్షణ, విస్తరణతో పాటు రాష్ట్ర ఇంధన భద్రతను సుస్థిరం చేయాలన్న సంకల్పంతో గత 30 నెలలుగా అవిశ్రాంతంగా చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తూ సింగరేణికి కొత్త ఊపిరి లభిస్తోం దని వివరించారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో మణుగూరు ఏరియా అస్తిత్వానికి అతి కీలకమైన పీకే ఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కడం చారిత్రక విజయంగా ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆస్తి అయిన సింగరేణిని కాపాడుకోవడానికి కొత్త బ్లాక్‌లను దక్కించుకోవాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలుగా వివరించారు. సింగరేణికి అందిస్తున్న సహకారం వల్లే ఈ రోజు ఈ విజయం సాధ్యమైందన్నారు. అసలు ప్రారంభం అవుతుందా లేదా తెలియని స్థితిలో ఉన్న ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్‌కు అనుమతులు సాధించేందుకు తానే ఒడిశాకు వెళ్లి అక్కడి ప్రజా ప్రతినిధులను, ప్రజలను కలిసి ఒప్పించానని పేర్కొన్నారు. ఫలితంగా ఈ రోజు 36 ఏళ్ల పాటు సంస్థకు బలమైన పునాది వేసే నైనీలో బొగ్గు ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. అదే సమయంలో 2013లో యూపీఏ హయాంలో మైనింగ్ అనుమతులు జారీ చేసిన తాడిచర్ల -2 బొగ్గు బ్లాక్‌ను గత బీఆర్ఎస్ పాలకులు విస్మరిస్తే తాము అధికారంలోకి వచ్చాక కేంద్రంతో సంప్రదింపులు జరిపి గత నెల రెండో వారంలో మైనింగ్ లీజులు జారీ చేయించామని తెలిపారు. ఈ గని ద్వారా 336 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలను 45 ఏళ్ల పాటు వెలికితీయడానికి అవకాశం ఉంటుందన్నారు. తాజాగా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించిన వేలంలో సింగరేణి పాల్గొని మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్ ను దక్కించుకుందని తెలిపారు. గత పాలకులు సింగరేణి సంస్థను వేలంలో పాల్గొనకుండా నిరోధించి మన రాష్ట్రంలోని విలువైన బొగ్గు బ్లాక్‌లను వారి అస్మదీయులకు కట్టబెట్టే కుట్రలు చేశారని, తాము సింగరేణి మనుగడ కోసం వేలంలో పాల్గొనేలా ఆదేశాలు ఇవ్వడం వల్లే సింగరేణికి దాదాపు 12 ఏళ్ల తర్వాత వేలంలో ఒక బ్లాక్ దక్కిందని తెలిపారు. ఇది ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో నమోదైన ప్రజా విజయంగా అభివర్ణించారు. గత నెల రోజుల వ్యవధిలో సింగరేణిలో నమోదైన రెండో అతి పెద్ద విజయంగా పేర్కొన్నారు. మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్ గనితో 120 మిలియన్ టన్నుల నాణ్యమైన జీ-8 గ్రేడ్ బొగ్గును వెలికితీయొచ్చని, ఏటా 6 మిలియన్ టన్నుల చొప్పున 20 ఏళ్ల పాటు బొగ్గును మన విద్యుత్ అవసరాలకు వినియోగించుకోవచ్చన్నారు. మరీ ముఖ్యంగా, సింగరేణిలో అత్యంత కీలకమైన ఏరియాల్లో ఒకటైన మణుగూరు ఏరియా అస్తిత్వాన్ని పరిరక్షించడంలో ఈ బ్లాక్ కీలక పాత్ర పోషించనుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 2 వేల మందికి పైగా కార్మికులకు దీర్ఘకాలిక ఉపాధి భద్రత లభించడమే కాకుండా, మణుగూరు ప్రాంత ఆర్థికాభివృద్ధికి కూడా ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే, ఈ బ్లాక్‌లోని నాణ్యమైన బొగ్గు నిల్వల ద్వారా రాబోయే 20 సంవత్సరాల పాటు తెలంగాణ విద్యుత్ అవసరాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేయడంతో రాష్ట్ర ఇంధన భద్రత మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సింగరేణి ప్రయోజనాల పరిరక్షణలో తగిన చొరవ చూపకపోవడం వల్ల కోయగూడెం-3, సత్తుపల్లి3 వంటి కీలక బొగ్గు బ్లాక్‌లు ప్రైవేట్ సంస్థలకు వెళ్లిపోయాయని ఆయన విమర్శించారు. ప్రజా ప్రభుత్వం మాత్రం సింగరేణి ప్రయోజనాలనే కేంద్రబిందువుగా తీసుకుని ప్రతీ అవకాశాన్ని వినియోగించుకుంటోందని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో సింగరేణి సంస్థను మరింత బలోపేతం చేయడం, కొత్త బొగ్గు నిల్వలను సంస్థకు అందించడం, ఉద్యోగ భద్రతను పెంపొందించడం, తెలంగాణ విద్యుత్ అవసరాలకు దీర్ఘకాలికంగా బొగ్గు సరఫరా భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్ దక్కడంపై సింగరేణి యాజమాన్యానికి, కార్మిక సంఘాల నాయకులకు, కార్మికులందరికీ అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో గతంలో ప్రైవేట్ పరమైన కోయగూడెం -3 బ్లాక్, సత్తుపల్లి - 3 బ్లాక్‌ల ను కూడా సింగరేణికి దక్కేలా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కేవలం మన రాష్ట్రానికే పరిమితం కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ బొగ్గు గనుల సాధన, ఇతర క్రిటికల్ మినరల్స్ అన్వేషణలోనూ సింగరేణి విస్తరించడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని ముందుకు వెళుతున్నదని తెలిపారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీకి అర్హులను పారదర్శకంగా గుర్తించాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

**వార్డుల వారీగా జాబితా సిద్ధం చేయాలి**

**క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలి**

**కరీంనగర్, ఆగస్టు 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపికను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్లతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, అర్హులకు ఎలాంటి అన్యాయం



జరగకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో దరఖాస్తును కనీసం రెండుసార్లు పరిశీలించి, అర్హత ప్రమాణాల ప్రకారమే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. సరైన కారణం లేకుండా ఏ ఒక్క దరఖాస్తును తిరస్కరించ వద్దని సూచించారు. ప్రతి వార్డులో క్షేత్రస్థాయికి వెళ్లి దరఖాస్తుదారుల వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించి, పారదర్శకంగా అర్హుల జాబితాను సిద్ధం చేయాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ప్రక్రియను నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ, తమ మున్సిపాలిటీ పరిధిలో అర్హుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కిషన్ మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, మిగిలిన ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి సిగలో మరో బొగ్గు గని!

**సింగరేణి సంస్థ ఆర్థికాభివృద్ధి దిశగా మరో కీలకమైన ముందడుగు**

**సింగరేణికి దక్కిన మణి.. మణుగూరు ఓసీ-2**



**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి సిగలో మరో బొగ్గు బ్లాక్ చేరడంతో చారిత్రాత్మకమైన నిర్ణయం వెలుగులోకి వచ్చినట్లయింది. ఎన్నో ఏళ్ల కల అయినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు సమీపంలో గల పీకే ఓ సి-2( ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్) డీప్ సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కుడం పట్ల సంస్థ కార్మికులు, కార్మికుల కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సింగరేణి అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో.. పీకే ఓ సి-2 డిప్ సైడ్ బ్లాక్ ను కూడా సింగరేణికే దక్కేలా చొరవతీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయి. పీకే ఓసి-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్నిరకాలుగా బాధ్యత వహించి.. మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివృద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా మల్లు భట్టి విక్రమార్క చేసిన ప్రత్యేక కృషిన ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోషకరమైన విషయం. ఈ నేపథ్యంలో ఈ నెల3వ తేదీన వేలం ప్రక్రియ పూర్తయిపోయింది. ఈ విధానంలో సింగరేణి సంస్థకు మణుగూరు పీకే ఓసి -2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయించడం జరిగింది. దీంతో దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి సంస్థ.. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వు ను ఉంది అవకాశాలు మెరుగును బడ్డాయి . సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని యాజమాన్యం అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తోంది. దాదాపు 2వేల మందికి ఉద్యోగకల్పన జరుగుతుందని, ఇక్కడ దొరికే -8 (మంచి క్వాలిటీ) బొగ్గు కారణంగా.. మొత్తం రూ.43వేల కోట్లకు పైగా రెవెన్యూ జనరేట్ అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని పేర్కొంది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.10,500 కోట్లకు మించి ఆదాయం కూడా లభిస్తుందని తెలుస్తోంది. దీనివల్ల.. తెలంగాణ ఇంధన భద్రతకు భరోసా దక్కడంతోపాటుగా.. సింగరేణి భవిష్యత్ అభివృద్ధికి అవసరమైన వనరులు లభిస్తాయని



కార్మికులు కార్మిక సంఘాల నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వానికి, సింగరేణికి, విద్యుత్ రంగానికి, ఉద్యోగులకు మేలు జరుగుతుందని చెప్పక తప్పదు. సింగరేణి బొగ్గు కంపెనీకి వరుసగా 3 బొగ్గు బావులు దక్కడం ద్వారా.. దక్షిణ భారతదేశానికి అవసరమైనంత మేర బొగ్గును అందుబాటులోకి తెచ్చి తెలంగాణ ప్రాంతంలో మరింత పారిశ్రామికాభివృద్ధికి, ఆర్థికాభివృద్ధి, ఉద్యోగ కల్పనకు మేలు జరుగుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సింగరేణి సంస్థకు.. ఆర్థిక బలం పెరిగి, సింగరేణి కార్మికులకు ఉద్యోగ భద్రత మరింతగా పెరుగుతుంది. నైని, తాడిచర్ల-2, పీకే ఓ సి-2 డిప్‌సైడ్ బ్లాక్ రావడంతోసింగరేణికి 860 మిలియన్ టన్నుల రిజర్వు సమకూరుతాయని,6,500 మందికి జీవనోపాధి లభిస్తుందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. సగటున 35 ఏళ్లపాటు ఏడాదికి 22 మిలియన్ టన్నుల చొప్పున ఉత్పత్తి చేయవచ్చునని, ఈ 3 బ్లాక్స్ వల్ల సింగరేణికి రూ.1,95,510 కోట్లకు పైగా రెవెన్యూ వస్తుందని యాజమాన్యం అంచనాలు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపుగా రూ.48వేల కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుందని అధికారులు, కార్మిక సంఘాల నాయకులు యోచిస్తున్నారు.

# ఖమ్మంలో హెచ్ఆర్సిసిఐ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం



**ఖమ్మం, ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**

మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఖమ్మం జిల్లా నూతన కార్యాలయం జిల్లా చైర్మన్ పుచ్చకాయల దేవేందర్, సెక్రటరీ చింతల రవి, అధ్యక్షతన ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ ఇద్దరు ఇల్లందు రోడ్డు వద్ద ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్ఆర్సీసీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సింగమల వెంకటరమణయ్య గారు హాజరై వారి చేతుల మీదుగా మంగళవారం కార్యాలయ ప్రారంభోత్సవం జరిగింది,ఈ కార్యక్రమానికి హెచ్ఆర్సీసీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కిషోర్ కుమార్, వర్కింగ్ చైర్మన్ బెస్త సంజీవరావు, జనరల్ సెక్రటరీ మోటపోతుల బాబురావు, రాష్ట్ర మహిళా చైర్మన్ పాదం అజంతా, సెక్రెటరీ సంకా గణేష్ కుమార్, హాజరై మాట్లాడారు, అనంతరం సంస్థ ఫౌండర్ రమణయ్య మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో హ్యూమన్ రైట్స్ కార్యాలయాన్ని భారీ ఎత్తున ప్రారంభించినందుకు కమిటీ సభ్యులతో సంతోషం వ్యక్తం పరిచారు, సంస్థలో చేరదలిచే వారు లాభార్జన కోసం కాదని సేవ చేసే గుణం ఉంటేనే కమిటీ సభ్యులుగా చేరాలని అన్నారు, సంస్థ యొక్క నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, విధివిధానాలను గూర్చి క్లుప్తంగా వివరించారు, ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చైర్మన్ పుచ్చకాయల దేవేందర్, జనరల్ సెక్రటరీ చింతల రవి, చిలకబత్తిన కనకయ్య, సయ్యద్ షారుక్ ఇమ్రాన్, కొప్పుల రామకృష్ణ వర ప్రసాద్, గుర్రం మనోజ్, నవీన్, నాగేశ్వరరావు, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,ఈ కార్యక్రమంలో బొమ్మల శంకర్, అవినాష్, సుధాకర్,ఈ కార్యక్రమ నిర్వాహకులు

# సులా నగర్ పీ హెచ్ సీలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు



**టేకులపల్లి, ఆగస్టు04 (తెలంగాణవాణి)**

వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి,వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ సూచించారు.మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బందికి నిర్వహించిన శిక్షణా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత సీజన్‌లో ఎక్కువగా వచ్చే డెంగ్యూ,మలేరియా, చికున్‌గున్యా ,టైఫాయిడ్, వైరల్ జ్వరాలు మరియు విరేచనాల వ్యాప్తిని అరికట్టేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది చురుగ్గా వ్యవహరించాలని ఆదేశించారు.జ్వర సర్వే&ఇంటింటి సందర్శన:ప్రతీ గ్రామంలో ఇంటింటి సందర్శనలు చేసి జ్వర సర్వే నిర్వహించాలి.వ్యాధి లక్షణాలు ఉన్న వారిని ప్రారంభ దశలోనే గుర్తించి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు తరలించాలి.పరిశుభ్రత & దోమల నివారణ:నిల్వ నీటిని తొలగించడం,ఫాగింగ్ చేపట్టడం,పైపుల లీకేజీలను అరికట్టడంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారం తీసుకోవాలి.ప్రత్యేక సంరక్షణ:గర్భిణులు,బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి,టీకా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలి.సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గన్య,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణాధికారి పున్నమయ్య,సూపర్వైజర్లు గుజ్జా విజయ,కౌసల్య సింగ్,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు మరియు ఇతరవైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపును పారదర్శకంగా చేయాలి

**సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి సీవై పుల్లయ్య డిమాండ్**



**తల్లాడ, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, పైరవీలకు తావు లేకుండా చూడాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సీవై పుల్లయ్య డిమాండ్ చేశారు.మంగళవారం తల్లాడ మండల కేంద్రంలో ఎస్కే జానీ అధ్యక్షతన జరిగిన పార్టీ ఏనుకూరుతల్లాడ సంయుక్త మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు వృద్ధాప్య, వితంతు పెన్షన్లను పెంచడంతో పాటు వ్యవసాయ, ఆటో కార్మికులకు ప్రకటించిన పెన్షన్లను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కేంద్ర ప్రభుత్వం ఉద్యమాల్లో పాల్గొన్న వారిపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని, అక్రమ అరెస్టులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులపై జరిగిన ఘటనలపై స్వతంత్ర న్యాయమూర్తుల కమిటీతో విచారణ జరిపించాలని కోరారు.రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, ప్రతి ఏడాది సకాలంలో చెల్లించే విధానాన్ని అమలు చేయాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించి ప్రభుత్వ విద్యాసంస్థలకు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమకారులను ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా వర్గీకరించి ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని, ఖమ్మం జిల్లాలో మిగిలిన పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గోదావరి జలాలను పాలేరు వరకు మళ్లించాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ కార్మికులకు జీవన భృతి కల్పించాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు జి. రామయ్య, ఎస్కే లాల్ మియా, ఎలదండి బాబు, పాశం అప్పారావు, డి. శ్రీనివాసరావు, కొండే వెంకటేశ్వర్లు, గడ్డం లింకులు, ఎస్కే జానీ, గొడ్ల పుల్లమ్మ, డి. రమణ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాల్లో ఘనంగా అన్నప్రాసన కార్యక్రమం





**టేకులపల్లి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**

టేకులపల్లి మండలంలోని 9 మైల్ తండా గ్రామపంచాయతీ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం అన్నప్రాశన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆరు నెలలు పూర్తిచేసుకున్న చిన్నారులకు సర్పంచ్, పంచాయతీ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది చేతుల మీదుగా అన్నప్రాశన చేయించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నవజాత శిశువుకు తల్లిపాలే తొలి రక్షణ కవచమని, పుట్టిన మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. అనంతరం తల్లిపాలతో పాటు ఇంట్లో తయారుచేసిన సమతుల్య పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ పూర్ణ, పంచాయతీ కార్యదర్శి మధు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, వార్డు సభ్యురాలు జి. నవ్య, అంగన్‌వాడీ టీచర్లు వి. సంధ్యారాణి, పి. నిరోజాతో పాటు గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అంజనాపాలెంలో అక్రమ మట్టి తవ్వకాలు నిలిపివేయాలి



**- గ్రామస్థుల డిమాండ్**

**టేకులపల్లి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం అంజనాపాలెం సమీపంలోని గుట్టల్లో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయని, వాటిని వెంటనే అరికట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.గత కొద్ది రోజులుగా భారీ జేసీబీలతో గుట్టలను తవ్వి వందలాది ట్రక్కులు, ట్రాక్టర్ల ద్వారా మట్టిని బొమ్మనపల్లి, దంతెలతండా, సంపత్‌నగర్, మద్రాస్ తండా తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఒక్కో ట్రాక్టర్ మట్టిని రూ.700 నుంచి రూ.800 వరకు విక్రయిస్తూ లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారని తెలిపారు.అతివేగంగా తిరుగుతున్న ట్రాక్టర్ల వల్ల రహదారులపై ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని, దుమ్ము కాలుష్యం కారణంగా చిన్నారులు, వృద్ధులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గుట్టల తవ్వకాలతో పర్యావరణానికి నష్టం వాటిల్లడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికీ గండి పడుతోందని పేర్కొన్నారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికా



రులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆరోపించారు.

**తహసీల్దార్ వివరణ:**

అంజనాపాలెం పరిసరాల్లో మట్టి రవాణాకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని టేకులపల్లి తహసీల్దార్ లంకపల్లి వీరభద్రం తెలిపారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# సంక్షేమాల వైపే వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అడుగు జాడలు



**- 45 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**జూలూరుపాడు: ఆగస్టు 04 ( తెలంగాణ వాణి ):**

వైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన 45 చెక్కులను వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాం దాస్ నాయక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్సలు, ప్రమాదాలు, ఇతర అనివార్య పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలు చేయించుకోలేని కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని అర్హులైన వారం దరికీ చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. వైరా నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అవసరమైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తన కార్యాలయాన్ని సంప్రదించాలని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు కృతజ్ఞతలను తెలిపారు. తమకు అవసరమైన సమయంలో ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం వల్ల ఎంతో ఊరట లభించిందని వారు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, ఉపాధ్యక్షుడు లచ్చు నాయక్, మండల అధ్యక్షురాలు ప్రియాంక, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, సిఐ శ్రీలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ జీనత్ కుమార్, ఏఎస్ఐ శ్రీనివాస్ ,ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలుగుబంటి వేట కేసులో మరో ఇద్దరు నిందితుల అరెస్ట్

**తల్లాడ, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**

తల్లాడ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కల్లూరు సెక్షన్‌లో అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి ఎలుగుబంటిని హతమార్చిన కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను అటవీ శాఖ అధికారులు అరెస్టు చేశారు.ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులను అరెస్టు చేసి సత్తుపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా, వారికి 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. పరారీలో ఉన్న అజ్మీర కృష్ణ (కొత్తబోడు మల్లె గ్రామం), ఏనుగంటి రామకృష్ణ (లోకారం గ్రామం) కోసం ప్రత్యేక గాలింపు చేపట్టిన తల్లాడ ఫారెస్ట్ రేంజ్ అధికారులు వారిని అదుపులోకి తీసుకున్నారు.అనంతరం నిందితులను సత్తుపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం 11 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దీంతో వారిని ఖమ్మం జిల్లా కారాగారానికి తరలించారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి. ఉమా మాట్లాడుతూ, అటవీ నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వన్యప్రాణి సంరక్షణ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి. సురేష్ కుమార్‌తో పాటు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# టేకులపల్లిలో 124.6 మి.మీ. వర్షపాతం నమోదు



**టేకులపల్లి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**

టేకులపల్లి మండలంలో మంగళవారం 124.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోనే అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో దాని ఖచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఓ కార్యాలయం నుంచి స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఎస్ఓ) ఉదయభాస్కర్ మండలాన్ని సందర్శించారు.తహసీల్దార్ కార్యాలయంలోని మాన్యువల్ రైన్‌గేజ్‌తో పాటు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్‌ను పరిశీలించి నమోదైన వర్షపాతం వాస్తవమేనని నిర్ధారించారు. వర్షపాతం నమోదులో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, ఆటోమేటిక్ వెదర్ స్టేషన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎల్. వీరభద్రం, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణప్రసాద్, మండల గణాంక అధికారి ఎస్.కె. ఫిరోజ్, ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ రూప్‌సింగ్ పాల్గొన్నారు.

# టేకులపల్లి పాఠశాల ఘటనపై సమగ్ర విచారణ జరపాలి: పీడీఎస్‌యూ



**టేకులపల్లి, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**

టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణపై సమగ్ర విచారణ జరిపి, పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు ప్రణయ్ కుమార్, జె. గణేష్ మాట్లాడుతూ, విద్యార్థుల ఘర్షణ ఘటనలో నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయుడిపై, అలాగే పాఠశాలను సందర్శించలేదని ఆరోపించిన మండల విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, తాగునీరు, మరుగుదొడ్లు, పాఠశాల వాతావరణం వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

# జీపీడీపీ కింద గ్రామాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికపై గ్రామసభ




**అశ్వరావుపేట, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**

అశ్వరావుపేట మండలంలోని కొత్తమామిళ్లవారిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక (జీపీడీపీ)లో భాగంగా మంగళవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ వగ్గేల లక్ష్మణరావు, ఉపసర్పంచ్ వీర్నాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు విస్తృతంగా చర్చించారు.గ్రామ అవసరాలకు అనుగుణంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను కార్యాచరణ ప్రణాళికలో చేర్చాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి రామకృష్ణ, యూపీఎస్ ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు, ఐసీడీఎస్ అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ వీవో ఏ.పి. బుజ్జి, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బాసర సీటు సాధించిన విద్యార్థి ఆదిత్యకు 25 వేలు ఆర్థిక సాయం అందజేత



**తల్లాడ, ఆగస్టు 4 (తెలంగాణ వాణి):**

వైరా మండలం సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి ట్రిపుల్ ఐటీ బాసరలో సీటు సంపాదించిన కంభంపాటి ఆదిత్య నిరుపేద కుటుంబం కావడంతో తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-1991 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్పందించి ఆదిత్యకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నగదును మంగళవారం సదరు విద్యార్థికి పూర్వ విద్యార్థులు అప్పలరాజు సరికొండ అప్పలరాజు, పఠాన్ రహీం, చింతల క్రిషయ్య చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి చదువులో రాణించిన ఆదిత్య కు ఆర్థికంగా ఆదుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి పలువురికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana



# నూతన జీఎం, డిప్యూటీ జీఎంలకు టిబీజీకేఎస్ ఘన సన్మానం








**కొత్తగూడెం ఆగస్టు 4 (తెలంగాణ వాణి)**

సింగరేణి కార్పొరేట్ ఏరియా సెంట్రల్ వర్క్‌షాప్‌లో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జీఎం (ఈ&ఎం) కోరిపల్లి రామమోహన్, డిప్యూటీ జీఎంలు దర్భ శ్రీనివాస్, కె. వేలాద్రిలను తెలంగాణ బొగ్గుఘని కార్మిక సంఘం (టిబీజీకేఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు నూతన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి నాయకత్వంలో సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిబీజీకేఎస్ కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ రావు, సెంట్రల్ కమిటీ సభ్యులు కంచర్ల శ్రీనివాస్, డీవీవీ నాగేంద్ర ప్రసాద్, కార్పొరేట్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శివకుమార్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ అమరేందర్, నాయకులు జెన్నీ జాకబ్, గణిపాక రమేష్, శంకర్ సింహా, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.